విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక




అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 23 ఏప్రిల్ 2025

# బీజేపీలోకి భారీగా చేరికలు

- తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన వ్యక్తి కేతిరెడ్డి
- కేతిరెడ్డి హయాంలో ప్రతి పనికి కమీషన్లు
- మంత్రి సత్యకుమార్ రాకతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ధర్మవరం
- ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు.





ధర్మవరం, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)

తన తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన అసమర్థ వ్యక్తి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అని ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణం 11వ వార్డు బిజెపి నాయకులు లాయర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 11వ వార్డు వైసీపీ పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు నరేష్, హేమలత, నాగలక్ష్మి గార్లు వారి అనుచర వర్గంతో కలిసి మంగళవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ధర్మవరం బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన తండ్రి పేరు మీద కాలనీ ఏర్పాటు చేసినా, దానిలో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. 10 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అయినప్పటికీ తన తండ్రి పేరు మీద ఉన్న కాలనీని అభివృద్ధి చేయకపోవడాన్ని ఏమని చెప్పాలని హరీష్ బాబు ప్రశ్నించారు. ధర్మవరం ప్రజలను కేతిరెడ్డి కబ్జాలు, దందాలతో ఇబ్బందులకు గురి చేశాడని చెప్పారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలంటే నాయకుల సిఫార్సులతో పాటు కమిషన్లు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యకుమార్ గారు శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత అవినీతిని అడ్డుకట్ట వేశారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారుని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎదురైన దుస్థితులకు నిదర్శనంగా కేతిరెడ్డి కాలనీలో డ్రైనేజ్, రోడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని విమర్శించారు. అవినీతికి మరో పేరు కేతిరెడ్డి పాలన అని కేతిరెడ్డి వాట్సాప్ కాల్స్ చేసి బీజేపీలో చేరుతున్న వారిని బెదిరించడం ప్రారంభించాడన్నారు. ఆ బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదనీ, మా నాయకుడు సత్య కుమార్ యాదవ్ గారు కనుసైగ చేస్తే మా కార్యకర్తలైన సత్యన్న సేన సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. సత్య కుమార్ గారు దేశవ్యాప్తంగా అనేక ప్రముఖ నాయకులతో సంబంధాలు కలిగిన వ్యక్తి అని, ఆయన నిన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారిని కలసి, ధర్మవరంలోని చేనేత కళ, నిమ్మలకుంట గ్రామంలో తోలు బొమ్మల కళాకారుల ప్రతిభను వివరించారని చెప్పారు. యూపీ ముఖ్యమంత్రి గారిని ధర్మవరం సందర్శనకు ఆహ్వానించారుని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల విషయంలో రాజీ పడకుండా ప్రజలతో మమేకమై పనిచేస్తున్నామని ప్రజల అవసరాల కోసం తాను, మంత్రిగారి కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామంటూ హరీష్ బాబు గారు తెలిపారు. సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం పట్టణం, గ్రామాలు, మరియు వెనుకబడి ఉన్న వీధుల్లో అభివృద్ధి సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, పంచవర్ష ప్రణాళిక నిధుల ఆధారంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, గూడ్స్ షెడ్ కొట్టాల, ఇందిరమ్మ కాలనీల అభివృద్ధి వంటి ఎన్నో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ రోజు ధర్మవరానికి అభివృద్ధి తాలూకు రూపం కనిపిస్తోంది అంటే అది పూర్తిగా సత్యకుమార్ గారి శ్రమ ఫలితమే అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్,రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు,శ్యామ్ రావ్, బిల్లే శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి,డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, నరప్పచిన్న లింగమయ్య,జగ్గ నాగరత్నమ్మ,వరలక్ష్మి, దేవి ప్రియా, విజయలక్ష్మి,రూప, తులసమ్మ,తదితరులు పాల్గొన్నారు

## దళితులను సాంఘిక బహిష్కరణకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



అనంతపురం, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)

జై భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు. బి.కే.యస్. ఆనంద్. తీవ్రంగా ఖండించారు... ఈ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉన్న పిఠాపురం నియోజకవర్గంలో దళితులను సాంఘిక బహిష్కరణకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి.కే.ఎస్. ఆనంద్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను పాలకులు పెత్తందారులు కలిసి దళితులకు కిరాణా దుకాణాల్లో నిత్యవసర సరుకులు విక్రయించారాదని హెూటల్ టిపన్కి ఇవ్వరాదని పాల కేంద్రాల్లో పాలు కూడా ఇవ్వరాదని పెత్తందారులు హుకుం జారీ చేశారు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు.. ఈ నెల 16న గ్రామానికి చెందిన దళిత యువకుడు పుల్లపు సురేష్ అదే గ్రామానికి చెందిన వెలిశెట్టి జల్లి బాబు ఇంటిలో కరెంట్ వైరింగ్ చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా మృతి చెందిన ఆ కుటుంబాన్ని. ఆదుకోవాలని గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద శాంతియుతంగా ప్రజాబద్ధంగా ధర్నా చేయడం ధర్నా చేయటం నేరమా కుటుంబాన్ని న్యాయం చేయకపోగా గ్రామంలో దళితులందరినీ సాంఘిక బహిష్కరణకు గురి చేసే వారందరినీ వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే మరియు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కాకినాడ జిల్లా కలెక్టర్ సాంఘిక సమీక్షేమ శాఖ అధికారులు మల్లం గ్రామంలో పరిటాయించి పర్యవేక్షించి దళితులకు అండగా నిలిచి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బాధితులకు న్యాయం చేకూర్చాలని రాష్ట్రంలో దళితులపైన ఇలాంటి సంఘటన జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జై భీమ్ సేన అధ్యక్షులు .బి.కే.యస్ ఆనంద్ .తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు . వరి కూటి కాటమయ్య . జై భీమ్ సేన జిల్లా గౌరవ అధ్యక్షులు తోపుదుర్తి ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యం

### :ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

శింగనమల, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన పోరాటాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యం అయిందని మాదిగ ఉద్యోగుల సమాఖ్యజాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాదిగలకిచ్చిన ఎన్నికల హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయడం కోసం ఆర్డినెన్స్ విడుదల చేసిన సందర్భంగా శింగనమల ఇంఛార్జ్ చిన్న జలాలపురం ఓబులేసు మాదిగ ఆధ్వర్యంలో శింగనమలలో వర్గీకరణ విజయోత్సవ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అంతేకాకుండా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ మాదిగలికిచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ఆ తీర్పును అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం సంతోషకరమని అన్నారు. శాసనమండలిలో ఎన్డీఏ కూటమికి బలంలేని కారణంగా, వైసిపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా లేని కారణంగా, మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆర్డినెన్స్ తీసుకురావడం గొప్ప



విషయమని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ల పాటు తన జీవితాన్ని త్యాగం చేస్తూ నిబద్ధతతో పనిచేసిన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ మాదిగ జాతి రుణపడి ఉంటుందన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు, 30 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఈ వర్గీకరణ ఫలితం అంకితమిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఎమ్మార్పీఎస్.బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నరసింహులు, సింగనమల మండల అధ్యక్షులు సురేష్, పవన్ కుమార్, ఎంఇఎఫ్ నేత డాక్టర్ రాము, మురళి, గురుగుంట్ల ఓబులేసు, మహేష్, రవితేజ, అశోక్, దయాకర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా జైలు శిక్ష, జరిమానా

ఉరవకొండ, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)

బాల్య వివాహాలు జరిపినా ప్రోత్సహించినా జైలు శిక్ష జరిమానా తప్పదని ఆరోగ్య బోధకులు వేణుగోపాల్ అన్నారు.

విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరు లో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాల్య వ్యవహారాలపై అవగాహన ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాబోధకుడు వేణుగోపాల్ మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని విద్యార్థినిలకు సూచించారు. మగవారు 21 సంవత్సరాలు ఆడవారు 18 సంవత్సరాలు పూర్తి కాకుండా పెళ్ళిళ్ళు చేసుకోరాదని తెలిపారు. 19 సంవత్సరాలు పూర్తి కాకుండా గర్భం దాల్చితే తల్లికి, పుట్టబోయే శిశువుకు అనారోగ్య సమస్యలు ఉంటాయన్నారు.

తద్వారా ఎన్నో అనారోగ్య, కుటుంబపర సమస్యలు ఆయన ఎదుర్కోవాల్సి వస్తుందని,



ఆడ పిల్లలకు సరైన వివాహ వయసు రాకనే బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని ఆడపిల్లల చదువు, భవిష్యత్తు పాడవుతుందన్నారు. చిన్న వయసులో గర్భాదారణతో పుట్టబోయే పిల్లలో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమై మృత శిశువులు జన్మించడం, పుట్టిన బిడ్డలో ఎదుగుదల లేకుండా పోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో , హెల్త్ సూపర్వైజర్ మరియు ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

## పి. నారాయణపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ-2

కూడేరు, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని టీ నారాయణపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలను మంగళవారం రోజున మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ పాఠశాలను సందర్శించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా పి. నారాయణపురంలో గల 3 అంగన్వాడి సెంటర్లను మరియు 5 ప్లస్ చిల్డ్రన్ గ్రాడ్యుయేషన్ డే లో పాఠశాల యందు ఒకటవ తరగతి నందు నమోదు చేసుకోవడం జరిగింది. బడిలో చేరిన చిన్న పిల్లలను చూసి ఎంఈఓ ఆనందంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆ పిల్లలను మెచ్చుకుంటూ భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారై మంచి స్థానానికి



ఎదగాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రమణ, ప్రసాద్ ఉపాధ్యాయులు నారాయణ మానస , దేవి ,జిలాన్ భాష, మరియు మూడు అంగన్వాడీ సెంటర్ల టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది.

## రైతులకు కష్టాలు నాయకులకు ఉల్లాసాలు

ఉరవకొండ ఏప్రిల్ 22.( అనంత ప్రభ )

అనంతపురం జిల్లా నియోజకవర్గం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన మహిళా రైతు వై. చామండి తమ పెద్దలు ఇచ్చిన పొలంలో మూడు సంవత్సరాల నుంచి మిర్చి పంట సాగుచేస్తూ లక్షల్లో నష్టపోయానని తమ కుటుంబ పోషణ అష్ట కష్టాల్లో ఉందని రైతు కుటుంబాన్ని ఆదుకునే దిశల్లో ఏ నాయకులు లేరని రాజకీయ నాయకులకు ఓట్లు మాత్రమే కావాలని మిర్చి పంట సాగు చేస్తున్న నియోజకవర్గం రైతులు వాపోతున్నారు. నియోజకవర్గంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మిర్చి ఆదుకునే పరిస్థితుల్లో ఏమాత్రం కనపడే లేదని ఆ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేల ఎకరాల్లో మిర్చి సాగు చేసిన రైతన్నలు లక్షల్లో నష్టపోయారు. రైతులకు పండించిన పంటకు పోయిన సంవత్సరం రూ/ 70000 ఉండిన ధర ఈ సంవత్సరం కనీసం ధర లేకుండా పోయిందని వాపోతున్నారు. నియోజకవర్గంలో మంత్రిగా కొనసాగుతున్న పయ్యావుల కేశవ్ మిర్చి రైతులను దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికల్లో ఓట్లు కావాలంటే



రైతులకు కనీస ధర కల్పించి వారి కుటుంబంలో మొదట కూలీగా పని చేయాలని నియోజకవర్గ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పేరు ఆంధ్రప్రదేశ్ బ్యాంకు గా మార్పు

ఉరవకొండ ఏప్రిల్ 22.( అనంత ప్రభ )

మే ఒకటి నుంచి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పేరు మార్పు ఆంధ్రప్రదేశ్ బ్యాంకుగా నామకరణం చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్న మరో నాలుగు గ్రామీణ బ్యాంకులు.మే ఒకటి నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్పు, ఖాతాదారులు, ప్రజలు గమనించగలరు

AP 4PG 23 04 2025 WEDNESDAY qxp_Layout 1 22-04-2025 09:48 PM Page 2



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో వెలసినటువంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి
మంగళవారం సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళహారతి నిర్వహించడమైనది. స్వామివారి అభిషేకలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వ్యక్తి స్వేచ్ఛ కన్నా కోర్టులకు ఏదీ ముఖ్యం కాదు-హై కోర్టు -పోలీసులకుచురకలు - పోలీసులై ఉండి చట్టాన్ని ఉల్లంఘిస్తారా?



ఉరవకొండ, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోంది? చట్టాన్ని బేఖాతర్ చేస్తున్న పోలీసులను ఇలాగే వదిలేస్తే రేపు మనం అందరం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వ్యక్తి స్వేచ్ఛకు మించి మాకు ఏదీ ముఖ్యం కాదని హై కోర్టు తేల్చి చెప్పింది.
ఈ విషయాన్ని పలుమార్లు పునరుద్ఘాటించినా పోలీసులు కోర్టుల ఆదేశాలను లెక్కచేయడం లేదు. పోలీసులై ఉండి చట్టాన్ని ఎలా ఉల్లంఘిస్తారు? మీరుండేది చట్టాన్ని, న్యాయాన్ని కాపాడటానికా? లేక దాన్ని ఉల్లంఘించడానికా? అని హై కోర్టు పోలీసులను నిలదీసింది పిల్లలు తప్పు చేశారంటూ తల్లిదండ్రులను వేధిస్తారా? తెలియని విషయాలను చెప్పాలని ఒత్తిడి చేస్తారా? ఇలా చేయమని ఏ చట్టం మీకు చెబుతోంది? పౌరుల పట్ల వ్యవహరించాల్సిన తీరు ఇదేనా?పోలీసుల తీరునుతప్పు బట్టింది.

## నటి జెత్వాని వేధింపు కేసులో ఐపీఎస్ ఆంజనేయులు అరెస్ట్

ఉరవకొండ, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
ముంబై నటి జత్వాన్ని వేధింపు ఆరోపణల కేసులో పిఎస్ఆర్ ఆంజనేయులు ఏపీ సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఈయన ఇంటలిజెన్స్ చీఫ్ గా పి ఎస్ ఆర్ ఆంజనేయులు పనిచేశారు.
ముంబై నటి జత్వాన్ని వేధింపు ఆరోపణలతో ఏపీ సిఐడి పోలీసులు అరెస్టు చేశారు.
చట్టం పోలీసులకు చుట్టం కాదని ఆ చట్టం దృష్టిలో అందరూ సమానులే అని ఏపీ పోలీసులు తేల్చి చెప్పారు.
కాగా ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విడపనకల్ మండలం గాజుల మల్లాపురానికి చెందిన ఆదినారాయణ, రాజకుమారి దంపతులు అతని కుమారునిపై హత్యాయత్నానికి ఒడిగట్టిన విలేఖరి ఎర్రిస్వామి మొదటి నిందితుడి గా ఉన్నప్పటికీ ఆయన పై కేసు నమోదు చేయకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూన్నారని బాధిత కుటుంబీకులు ఆరోపించారు. రెండుసార్లు హత్యాయత్నానికి ఒడిగట్టినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకుండా మీనమేషాలు



లెక్కించటం ఏమిటని వారు ప్రశ్నించారు. పాత్రికేయులకు చట్టం ఏమైనా మినహాయింపు ఇస్తుందా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు?
సాధారణంగా వార్తలు రాసే విలేకరులపై సహజంగా దాడులు చేస్తుంటారు. అయితే ఇక్కడ మాత్రం ఆస్తికోసం అన్న వదినలపైనే హత్యాయత్నానికి ఒడిగట్టటం కొసమెరుపు. పోలీసులు విలేకరులకు తొత్తుగా మారటం రివాజుగా మారిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ ,డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక పై ప్రత్యేక దృష్టి

ఉరవకొండ, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు మందు బాబులను హెచ్చరించారు.

ఈరోజు జిల్లా వ్యాప్తంగా సాయంత్రం వేళ ప్రధాన రహదారులపై పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.

అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు,సిబ్బంది వారి స్టేషన్ పరిధిలో



విస్తృత బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖాళీ ప్రదేశాలు శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారు. సాయంత్రం వేళ వాహన తనిఖీలు చేపట్టి పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించి
మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేసారు.

## జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ



అనంతపురం, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా జడ్జి శ్రీ భీమారావు ని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులోని తన ఛేంబర్లో ఉన్న నూతన జడ్జి గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధిత ప్రజలకు న్యాయం... నిందితులకు శిక్షలు పడేలా ఇరు శాఖల అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పని చేద్దామని... ఇరు శాఖల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొనేలా సమన్వయంతో ముందుకెళ్దామని జిల్లా జడ్జి, ఎస్పీలు ఆకాంక్షించారు.

## కనీస మద్దతు ధరకు రాగులు కొనుగోలు రేపటినుండి ప్రారంభం



పుట్టపర్తి, ఏప్రిల్ 22 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా లో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290/- (అక్షరాలా నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయాలు) మద్దతు ధరను చెల్లించి రేపటినుండి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టనున్నట్లు సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు









## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు
తలకాయ మాంసం – అరకిలో
ఉల్లిపాయ – ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు – రెండు స్పూన్లు
కారం – ఒక స్పూను
పసుపు – ఒక స్పూను
గరం మసాలా – ఒక స్పూను
కొత్తమీరు తరుగు – నాలుగు స్పూనులు
ధనియాల పొడి – ఒక స్పూను
ఉప్పు – రుచికి సరిపడా
కొబ్బరి తురుము – ఒక స్పూను
మిరియాల పొడి – అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా
1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.


ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.
వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూస్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.
అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.
తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.
ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు
పైనాపిల్ ముక్కలు – రెండు కప్పులు
పంచదార – 200 గ్రాములు
కోవా – అర కప్పు
నెయ్యి – రెండు స్పూనులు
యాలకుల పొడి – ఒక టీస్పూను
జీడిపప్పులు – నాలుగు
కిస్‌మిస్‌లు – ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %సూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.